# నియోజకవర్గానికి ఉజ్వల భవిష్యత్

- హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్ ఏర్పాటుతో మారనున్న రైతుల జీవితాలు
- ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ
- ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది, కలెక్టర్ ప్రావీణ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని

నల్లబెల్లి, అక్టోబర్ 6: ఉద్యాన పంటలతో నర్సంపేట నియోజకవర్గానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కన్నారావుపేట శివారు గువ్వలబోడు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్ ఏర్పాటుకు శుక్రవారం ఆయన కలెక్టర్ ప్రావీణ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ తంగెళ్ల నిర్మలా రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంత రైతన్నల జీవితాలు మారనున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విద్య, వైద్యంతోపాటు వ్యవసాయ రంగంపై దృష్టి సారించినట్లు వివరించారు. ఇందులో భాగంగా నర్సంపేటలో రూ. 183 కోట్లతో మెడికల్ కళాశాలకు ఇటీవల మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. అలాగే, మండలంలో 45 ఎకరాల్లో హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సెంటర్‌లో ఉద్యాన పంటలతోపాటు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు మౌలిక వసతులు కల్పించామన్నారు. నాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. సమావేశంలో తహసీల్దార్ రాజేశ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో పరమేశ్వర్, ఎంపీపీ ఊడుగుల సునీత, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావు, సీఐ పుల్యాల కిషన్, ఎస్సై నైనాల నగేశ్, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. నాబార్డు సహకారంతో మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన డీసీసీబీ బ్రాంచ్‌ను చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని కొనియాడారు. ఈ బ్యాంకు ఏర్పాటు వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బీరం సంజీవరెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో చెన్నారావు, జీఎం శ్రీధర్, ఏజీఎం రాజశేఖర్, డీజీఎం కురువా, మేనేజర్ నరేందర్, సర్పంచ్ నానెబోయిన రాజారాం, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

## యువత క్రీడల వైపు దృష్టి సారించాలి: ఎంపీపీ

ఖానాపురం, అక్టోబర్ 6: యువత క్రీడల వైపు దృష్టి సారించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్లను ఆయన సర్పంచ్‌లు, కార్యదర్శులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గ్రామగ్రామానా క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసిందన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్‌తోపాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యువత స్పోర్ట్స్ కిట్లు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమనావాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ

దుగ్గొండి, అక్టోబర్ 6: మల్లంపల్లి క్లస్టర్ పరిధిలోని చంద్రయ్యపల్లి, గోపాలపురం, బొబ్బరోనిపల్లి, గొల్లపల్లి, బల్వంతాపురం, మర్రిపల్లి, మహ్మదాపురం గ్రామాల రైతులకు ప్రజాప్రతినిధులు, అధికారులు పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఏవో దయాకర్, పీఏసీఎస్ చైర్మన్లు ఊరటి మహిపాల్‌రెడ్డి, ఏఈవోలు రాజేశ్, మధు, హన్మంతు, విశ్వశాంతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

### రైతులను ఆదుకునేది బీఆర్‌ఎస్ సర్కారే..

చెన్నారావుపేట: రాష్ట్రంలోని రైతులను ఆదుకునేది బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమేనని పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులకు రూ. కోటి విలువైన పంట నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తినాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు గఫార్, మాజీ సర్పంచ్ విజయరామరాజు, ఇన్‌చార్జి ఏవో శశికాంత్, స్మిత పాల్గొన్నారు. అనంతరం ఎల్లయ్యగూడెంలో రూ. 15 లక్షలతో నిర్మించనున్న మహిళా సమైక్య భవనానికి భూమిపూజ చేశారు.

## బీఆర్‌ఎస్ యూత్, యువజన కన్వీనర్ల నియామకం

నర్సంపేట, అక్టోబర్ 6: నర్సంపేట నియోజకవర్గంలో ముగ్గురిని బీఆర్‌ఎస్ యూత్, యువజన విభాగం కన్వీనర్లుగా నియమించినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ కన్వీనర్లుగా శానబోయిన రాజ్‌కుమార్, గోగుల రాణాప్రతాప్‌రెడ్డిని నియమించారు. రాజ్‌కుమార్ దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాలు, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఖానాపురం, నర్సంపేట, నెక్కొండ మండలాలను పర్యవేక్షించనున్నారు. గ్రామాల్లో యువతను సమన్వయపర్చడంలో వీరు ప్రధాన పాత్ర పోషించనున్నారు. బీఆర్‌ఎస్ యువజన విభాగం చెన్నారావుపేట మండల ఇన్‌చార్జిగా కంది కృష్ణచైతన్యరెడ్డిని నియమించారు. పార్టీ అధిష్టానం మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఎమ్మెల్యే పెద్ది ప్రకటించారు.

## 'మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే పెద్ది'



హెల్త్ సబ్‌సెంటర్‌ను ప్రారంభిస్తున్న రజిని

నర్సంపేట, అక్టోబర్ 6: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ అన్నారు. పట్టణంలో హెల్త్ సబ్‌సెంటర్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు. విద్య, వైద్యపరకంగా నర్సంపేట ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దార్ల రమాదేవి, నాయకులు పాల్గొన్నారు.

### లాయర్ సుధాకర్ మృతికి సంతాపం

నర్సంపేట, అక్టోబర్ 6: లాయర్ కల్లెపెల్లి సుధాకర్ మృతి తీరనిలోటని డీబీడీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అందె రవి మాదిగ అన్నారు. నర్సంపేట ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుర్రం అజయ్, సదిరం వినయ్, మార్త నాగరాజు, బాలకృష్ణ, సిద్ధు, కోమల, శ్రీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

### గ్రామైక్య సంఘం భవనానికి భూమిపూజ

నర్సంపేటరూరల్, అక్టోబర్6: జీజీఆర్‌పల్లిలో శుక్రవారం గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. సర్పంచ్ తుత్తూరు కోమల, గురిజాల ఎంపీటీసీ బండారు శ్రీలత వార్డు సభ్యులతో కలిసి ప్రభుత్వ పాఠశాల పక్కన కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ. 15 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం రవి, వార్డు సభ్యులు చిన్ననర్సయ్య, అరుణ, రమేశ్ పాల్గొన్నారు.



కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న మారం రాము

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

నెక్కొండ, అక్టోబర్ 6: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మహిళలకు కుట్టు మిషన్లు, చీరెలను శుక్రవారం మండలకేంద్రంలో సొసైటీ చైర్మన్ మారం రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల సహకారాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చల్లా చెన్నకేశవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మహిళా సంఘం బాధ్యులు కొమ్మారెడ్డి రుక్మిణి, మండల సమాఖ్య అధ్యక్షులు మార్త లావణ్య, ఉప సర్పంచ్ వీరభద్రయ్య పాల్గొన్నారు.

### ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 6: నాగుర్లపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కందికొండ రజిత–రాజహంస, మండల పశు వైద్యాధికారి వింధ్య ప్రారంభించారు. 36 పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తనుగుల రవీందర్, పీవీసీ డాక్టర్ మంజిలాల్, జేవీవో సత్యనారాయణ, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు ఎండీ జహంగీర్, అన్వేశ్, వార్డు సభ్యులు నిమ్మల అనిత, అశోక్, సాధుల ముత్తిలింగం, మహేందర్, బుర్రి సరోజన, గోపాలమిత్రలు సురేందర్, ప్రసాద్, పశుమిత్రలు పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నెక్కొండ/నర్సంపేటరూరల్, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని చల్లా గోదాముల్లో పని చేస్తున్న పైస సదానందం ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి యజమాని చల్లా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం రూ. 50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ బాధ్యులు మందాటి శ్రీనివాస్, శ్రీధర్, సతీశ్, రమేశ్, రవి, సాంబయ్య, చిట్టి శ్రీను, రాజేశ్, నర్సయ్య, బాష, ఈశ్వర్ పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో ఇటీవల బండి మానస పాముకాటుతో మృతి చెందగా, గ్రామానికి చెందిన ఎన్నారై మోతె ప్రణయ్‌రెడ్డి ఎంపీపీ మోతె కళావతి ద్వారా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు మోతె పద్మనాభరెడ్డి, మచ్చిక రాజుగౌడ్, పిన్నింటి దేవేందర్‌రెడ్డి, చేరాల గోవర్ధన్, మచ్చిక ఐలయ్య, రమేశ్, రాజు, సాంబయ్య పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆత్మబంధువు ముఖ్యమంత్రి కేసీఆర్

### జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్



దుగ్గొండి: చలపర్తిలో చీరెలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

దుగ్గొండి, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మబంధువని జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లి, రేఖంపల్లి, చాపలబండ, చలపర్తిలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. చలపర్తిలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలు సైతం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కానుకలు అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, చలపర్తి, నాచినపల్లి, రేఖంపల్లి సర్పంచ్‌లు ముదురుకోళ్ల శారదా కృష్ణ, పెండ్యాల మమతా రాజు, ఏడెలి రజితా ఉమేశ్‌రెడ్డి, ఎంపీటీసీలు నగరబోయిన మమతా మోహన్, రంపీస సోనీ రతన్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ బతుకమ్మ చీరె..

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ బతుకమ్మ చీరె అందించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని అన్నారు. నర్సంపేటలోని 23వ వార్డులో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. 2వ వార్డులో కౌన్సిలర్ జుర్రు రాజు మహిళలకు చీరెలు అందించారు. బతుకమ్మ చీరెలను ప్రభుత్వం ప్రత్యేక డిజైన్లతో తయారు చేయించిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బానాల ఇందిర పాల్గొన్నారు.

# వందల కోట్ల రూపాయలతో మండలాభివృద్ధి



మాట్లాడుతున్న పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి

చెన్నారావుపేట, అక్టోబర్ 6: మండలంలో రూ. వంద కోట్ల అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నేతలు విమర్శలు చేయడం కాకుండా అభివృద్ధిని గుర్తించాలని సూచించారు. మండలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన లింకు బీటీరోడ్లు, అంతర్గత సీసీరోడ్లు కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చెన్నారావుపేట, ఉప్పరపల్లి, కోనాపురంలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానల్లో పేదలు వైద్య సేవలు పొందుతున్నారని, అది అభివృద్ధి కాదా అని అడిగారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నర్సంపేట డివిజన్‌లో రైతులకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పంట నష్టపరిహారం అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న దొంతి మాధవరెడ్డి మండలంలో చేసిన ఒక్క అభివృద్ధి పనినైనా చూపించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పెద్దిపై విమర్శలు చేసే నాయకులను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, ఎంపీటీసీ మహేందర్ పాల్గొన్నారు.

### పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఖానాపురం, అక్టోబర్ 6: బుధరావుపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎస్‌ఎంసీ చైర్మన్లు లచ్చయ్య, విజయలక్ష్మితో కలిసి సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాన్‌బీ, మౌలానా, హెచ్‌ఎం సయ్యద్ ఆరీఫ్ హుస్సేన్, అరుణవతి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.